# శ్రీవిద్యా-గాయత్రి

మనము చిన్నప్పటి నుండి విఘ్నేశ్వరుడు. విష్ణువు బ్రహ్మ కాళి లక్ష్మి సరస్వతి మొదలైన వారిని పూజించుచు వచ్చు చున్నాము. మనము మననముచేయు స్వభావము [illegible]ల మనుష్యులముగాన అసలీ దేవతలెవరు వారి నిజస్వరూపమెట్టిది. ఆనంద మన్నదేది మొదలైన ప్రశ్నలు వేసికొను చున్నాము. దేవతలేగాదు సర్వము పరమాత్మ స్వరూపమే [illegible] నముకూడ ఆపరమాత్మస్వరూపులమే [illegible] నము పొందవలసిన గమ్యస్థానము పరమాత్మ స్వరూపమే అని, బ్రహ్మానందమె ఆనందమని అవివేకమును నశింపజేసికొన వలయునని వివేకులు మంత్రద్రష్టలైన మహ

షులు శ్రుతి స్మృతులద్వారా కర్మ, భక్తి, జ్ఞానోపాసనాది మార్గములను మనకు తెలిపి యున్నారు.

పరమాత్మను పొందుటకు ప్రస్థానములు అనగా మార్గములు మూడున్నవి. ఆ మార్గములనే ప్రస్థానత్రయము అందురు. అవి ఉపనిషత్తులు బ్రహ్మసూత్రములు భగవద్గీత. వీనికి భాష్యములు అనగా టీకాదులువ్రాసి శ్రీ జగద్గురు శంకరాచార్యులు లోకముల యజ్ఞానాంధకారమును పటా పంచలు చేసిరి అయినను వానిని తెలిసికొనని మనము అజ్ఞాన తమస్సులోనే యున్నాము. "బ్రహ్మసత్యం జగన్మిథ్యా జీవో బ్రహ్మైవనాపరః" బ్రహ్మ మొకటే సత్యము, జగత్తుకలపని మిథ్యయని జీవుడు బ్రహ్మమే



కాని వేఱుకాదు. అని బోధించిన శంకరాచార్యులు భాష్యములతో పాటు శివానంద లహరి సౌందర్యలహరి మొదలైన స్తోత్రములనుగూడ వ్రాసి అవివేకులమైన మనలను అనుగ్రహించుటకు ఉపాసనా మార్గమును గూడ దెలిపిరి. ఉపనిషద్విషయములకు ఉపాసనాదులకును మనము ఏకవాక్యతను సమన్వయ పూర్వకముగా తెలిసికొనవలసి యున్నది.

"బ్రహ్మవా ఇదమగ్రఆసీత్, తదాత్మానమేవావేత్ అహం బ్రహ్మాస్మీతి" మొదట ఇది బ్రహ్మముగానే యున్నది. అది ఆత్మయే నేను బ్రహ్మముగా నుంటినని తెలిసికొనెను, అని బృహదారణ్యకము చెప్పుచున్నది. అందులోనే "ఆత్మైవేదమగ్ర ఆసీత్ పురుషవిధః" మొదట

ఈయాత్మయె పురుషాకారముకలదై యుండెను "సోఽనువీక్ష్య నాన్యదాత్మనోఽపశ్యత్" యాత్మ పరిశీలించి తనకంటె వేఱుగా నింకొకటి యున్నట్లు చూడలేదు........ సోఽబిభేత్తస్మా దేకాకీబిభేతి. సహాయమీక్షాం చక్రేయన్మదన్య న్నాస్తి కస్మాన్నుబిభేమీతి. ఆ ఆత్మ భయపడెను. కనుక ఒంటరివాఁడు భయపడును. ఆయాత్మ ఆలోచించెను. నా కంటె వేఱుగా నింకొకటి లేదుగదా అయితే మఱి నేను దేని నుండి భయపడుచున్నాను అని, "తత ఏవాస్య భయంవీయాయ, కస్మాద్ధ్యభేష్యత్, ద్వితీయాద్వైభయం భవతి "అట్లు ఆలోచించుటతోడనే దాని భయముపోయినది. అది ఎందువల్ల భయపడును గనుక, తనకంటె వేఱుగానున్న రెండవ వస్తువు వల్లనేగద భయము కలుగును



11. లాయసజీవన లఖన్‌జియాయే
శ్రీ రఘువీర హరషి ఉరలాయే

12. రఘుపతి కీన్హీ బహుత బడాయీ
కహా భరతసమ తుమప్రియభాయీ

13. సహస్రవదన తుమకీయశగావై
అసకహి శ్రీపతి కంఠలగావై

14. సనకాదిక బ్రహ్మ మునీశా
నారద శారద సహిత అహీశా

15. యమకుబేర దిగపాల జహాతే
కవి కోవిద కహి సకై కహాతే

16. తుమ ఉపకార సుగ్రీవహి కీన్హా
రామ మిలాయ రాజపద దీన్హా

17. తుమరే మంత్ర విభీషణ మానా
లంకేశ్వర భయు సబ్ జగ్ జానా

18. యుగసహస్ర యోజన పరభానూ
లీల్యో తాహి మధురఫల జానూ

19. ప్రభు ముద్రికా మేలి ముఖమాహి
జలధిలాంఘి గయె అచరజనాహి

20. దుర్గమకాజ జగతకే జేతే
సుగమ అనుగ్రహ తుమరే తేతే

21. రామదువారే తుమరఖ్వారే
హోతన ఆజ్ఞా బిను పైసారే

22. సబసుఖలహై తుమారీ శరణా
తుమ రక్షక కాహుకో డరనా



23. ఆపనతేజ సమారో ఆపై
తీనో లోక హాంకతే కాంపై

24. భూతపిశాచ నికట నహి ఆవై
మహావీర జబనామ సునావై

25. నాసై రోగ హరై సబపీరా
జపత నిరంతర హనుమతవీరా

26. సంకటసే హనుమాన ఛుడావై
మన క్రమవచన ధ్యానజోలావై

27. సబ పరరామ తపస్వీ రాజా
తినకే కాజ సకలతుమ సాజా

28. ఔర మనోరథ జోకోయి లావై
సోయి అమిత జీవన ఫలపావై

29. చారోయుగ పరతాప తుమారా
హై పరసిద్ధ జగత ఉజియారా

30. సాధు సంతకే తుమ రఖవారే
అసుర నికందన రామ దులారే

31. అష్టసిద్ధి నౌనిధికే దాతా
అస వర దీన జానకీమాతా

32. రామ రసాయన తుమరే పాసా
సదా రహో తుమ్ రఘుపతికే దాసా

33. తుమరే భజన రామకో పావై
జనమ జనమకే దుఃఖ బిసరావై

34. అంతకాల రఘుబర పురజాయీ
జహా జన్మ హరిభక్త కహాయీ



అందురు. శ్రీ అన్నది శ్రీయతేసర్వైః అందరిచే సేవింపబడు చున్నది కాన శ్రీఅని వ్యుత్పత్తి. ఇది శ్రిఞ్ సేవాయాం అను ధాతువునుండి యేర్పడినది. శం=ఆనందము. కం=ప్రకాశము గల ఈ=త్రిమూర్త్యాత్మక దేవియని కూడ అర్థము కలదు. ఈ శ్రీవిద్యనే చంద్రకళా విద్యఅని గయత్రియని, యోగులు షట్చక్రోల్ప కుండలిని అని అందురు.

శ్రీ త్రిపురసుందరి నామముల కవయన సంత్రైన షోడశాక్షరములలో క అనంగా ఆనందమును ఏ అనంగా ఇ(=హరుడు) అనువానికి సంబోధన రూపము-హరా! యని యర్థము. ఈల (ఈర ప్రేరణే. రలలకు అభేదము. ప్రేరేపింపుము. కలిగింపుము. అనియర్థము) హ్రీం

అనగా హరతి ఆత్మజ్ఞానం ఆత్మజ్ఞానమును హరించునది హ్రీం అనాత్మజ్ఞానమును మిణోతి నాశయతి ఇతిహ్రీమ్ అనాత్మజ్ఞానమును నశింపఁ జేయునది హ్రీమ్. క ఏ ఈ ల హ్రీమ్ అను మొదటి భాగమునకు ఓ పరమేశ్వరా! మమ్ము ఆనందములోనికి అనాత్మజ్ఞాన నాశములోనికి ప్రేరేపింపుము. అనగా ఓ ఈశ్వరా! మాకు ఆనందమును ఆత్మజ్ఞానమును గలిగింపుమని భావము. ఇంక రెండవ భాగము. హంసకహలహ్రీమ్ అన్నది. హం అన్నదానికి పరబ్రహ్మము అర్థము. స=వాయువు. క=సూర్యుఁడు హ=వరుణుడు, హంసము. ల=చంద్రుఁడు వాయు సూర్యాదులందరు హ్రీమ్ అనాత్మజ్ఞాన నాశకులే. అని యొక యర్థము. హం, స, క,



హ, ఇవి ఆదిగల విద్యలు హాదికాది సాది విద్యలు కామరాజ శక్తి వాక్ భవాది విశిష్ట విద్యలు ముఖములుగాఁ గలవి హ్రీమ్ అనాత్మజ్ఞాన నాశకములు. ఇంక మూఁడవ భాగము సకలహ్రీమ్ కల=చంద్రకళలతోఁ గూడినది సకల అగును అది హ్రీమ్. చంద్రకళలతోఁ గూడిన విద్య అనాత్మజ్ఞాన నాశకము. మఱియు స అన్నది చంద్ర బీజాక్షరము. అనగా షోడశకళలతో కలలు=అంశలు గలది సకల అనియునర్థము. అది హ్రీమ్ అనాత్మ నాశకమైన విద్య అనగా శ్రీవిద్య.

శ్రీ శంకరులు సౌందర్యలహరిలో ఇట్లు వర్ణించిరి. "ఓ తల్లీ" శివుఁడు (క) శక్తి (ఏ) కాముఁడు (ఈ) భూమి (ల) రవి (హం) సం

దుర్గుడు (స) స్మరుడు (క) హంస (హ) ఇంద్రుడు (ల) సర (స) స్మరుడు (క) హరి (ల) అనుపూర్వకా వర్ణములు హ్రీమ్ అనునది చివరగలిగి ఈ నామముల కవయవములగు చున్నవి అని వర్ణించెను గురు పరంపర ద్వారా క ఏ మొదలైన వర్ణములు శివశక్తి మొదలైన శబ్దవాచ్యములై యున్నవి. శివ శబ్దముచేత శివతత్త్వాత్మకమైన త్రిపురసుందరి అను పేరుగల దర్శ అనుకళ చెప్పబడును. దానిచేత దానికి ప్రకృతియైన క అనువర్ణము లక్షణచే సిద్ధించు చున్నది. కామపదముచే కాముడు దేవత గాగల 'ఏ' అనువర్ణము సిద్ధించుచున్నది. ఇట్లే క్షితి రవి చంద్ర స్మరహంస శక్ర పరాత్పర హరి శబ్దములచే క్షిత్యాది





తత్త్వాత్మకమైన ఈ, ల మొదలైన వర్ణములు సిద్ధించుచున్నవని తెలియవలయును. ఇందులో దర్శ (అమావాస్య) మొదలు పూర్ణిమవరకు పదునైదుకళలున్నవి. దర్శాదికళలకు త్రిపుర సుందరి మొదలైనవారు అధిదేవతలు. పృథివీ తత్త్వాత్మకమైనపూర్ణమాసి కళ. ఇది సదాశివాత్మకమైనదియగు సాద అను పేరుగల కళయైనది "అయంవావ సరఘా" ఇదె తేనెపెట్ట అని కాఠకములో గలదు. ఈ చంద్రకళయే సాదాఖ్యమై తేనె పెట్టలో తేనెలను జనికించును. ఇది అమృతమును చిందించునుగాన శ్రీ చక్ర రూపమైన చంద్రుడు తేనెపెట్టగా చెప్పబడెను. ఇది యోగుల కనుభవైకవేద్యము. దానికి అగ్ని స్థానము దీని ఉపాసనలో శుక్ల కృష్ణపక్ష

ములందు చంద్రకళలు హెచ్చుచు తగ్గుచు నున్నట్లే శ్రీవిద్యకళలందు తేనెవంటి అమృతము అమావాస్యనుండి పౌర్ణమివరకు హెచ్చుచు పౌర్ణమినుండి అమావాస్య వరకు తగ్గుచు నుండును.

ఈ యుపాసనము అధి భౌతికాది దైవికా. ధ్యాత్మిక దృష్టితో చూడవలసి యున్నది. బిందు త్రికోణాష్ట కోణాదులుగల శ్రీచక్రము అధిభౌతిక మైనది. "శ్రీచక్రం శివయోర్వపుః" శ్రీ చక్రము పార్వతీ పరమేశ్వరుల శరీరము భూమిమొదలు ఊర్ధ్వలోకములు అధి దైవిక శరీరము. మన శరీరములో మూలాధార చక్రము మొదలుకొని శిరస్సునందలి సహస్రారము వరకుగలది ఆధ్యాత్మిక శరీరము. "చతు



ర్భిశ్చ శంకరై." అను సౌందర్యలహరిలోని పదునొకండవ శ్లోకములో ఈ శ్రీచక్రమును శంకరులు వర్ణించిరి. శ్రీచక్రమునే వియచ్చక్రమందురు. ఇది నవయోన్యాత్మకము. ఇందు అధోముఖముగానున్న అయిదు త్రికోణములు శక్తికి సంబంధించినవి. 1 త్రికోణము 2 అష్టకోణము 3 దశకోణము 4 దశకోణము 5 చతుర్దశారము ఈఅయిదును శక్తిచక్రములు 1 బిందువు 2 అష్టదళపద్మము 3 షోడశ దళ పద్మము 4 చతురస్రము ఈనాలుగు చక్రములును శివచక్రములు వియచ్చక్రమను పేరుగల యీశ్రీ చక్రము దహరాకాశజము అని బాహ్యాకాశజమని రెండువిధములా, హృదయాకాశమందు ఈ చక్రమును పూజిం

ములను సమయపూజయందురు. బాహ్యమందు అనగా పీఠాదులందుగాని తెల్లని వస్త్రముపైని గాని పట్టుబంగారు వెండి వస్త్రములపైనిగాని చక్రమును వ్రాసి పూజించుటను కౌలపూజ యందురు. అష్టచక్రములు నవ ద్వారములు గల దేవతాపురమైన శ్రీవిద్యా నగరముగలదు ఆయష్ట చక్రములను కుండలిని భేదించుకొని ఆశ్రీ విద్యాపురమును ప్రవేశించును. దానిని తెలిసినవారు అమృతులగుదురు. శివాత్మక చతుః కోణములకు పైని శక్త్యాత్మక పంచకోణములకు క్రిందగల బిందుగల స్థానమును సుధాసింధువందురు. అందు సదాశివుడు పుండును త్రికోణములు కల్పవృక్షములందు శివాత్మక మంత్రము యొక్క పాదములను పోయుచు



ద్రుహిణ హరీశ్వరులు మంచమైయుందురు అందుకదంబవనము గలదు. అటచింతామణులతోc జేయcబడిన మణిమందిర మున్నది. అదిదేవిది. అందు మంచమున దేవి త్రిపురసుందరి యుండును. ఇది లౌకిక శ్రీచక్రవర్తనము ఈ చక్రస్వరూపము - వేలాకచోట ముద్రింపcబడియున్నది దానిని జూడనగును.

ఇంక అద్వైతిక దృష్టితో ఉపాసింపదగినది శ్రీ చక్రము. ఈ చక్రమునుండి సృష్టిస్థితి లయాత్మకసృష్టి జరుగుచున్నది. క్రిందినుండి పైకిభూమి. అగ్ని జలము పవనము ఆకాశముల వరకు గలది స్థానము. భూమి అగ్నుల భాగము ఒక ఖండము. ఇది సోమాత్మకము దీనిని రుద్రగ్రంథియందురు. రెండ

వది సూర్యాత్మకము అది సూర్య కిరణములతో
నావరించియుండును. దీనిని విష్ణుగ్రంథి
యందురు. మూడవది అనలాత్మకము దానిని
బ్రహ్మగ్రంథి యందురు. సహస్రకమలాంత
ర్గతమైన చంద్రమండల మధ్యవర్తియైన
సుధాబిందువే భగవతికి విహార స్థానము. ఆ
క్కడ సహస్రారమందు చంద్ర కళలచే ఆవ
రించబడి త్రిపురసుందరి శివునితో గలిసి లోక
రక్షార్థము చేయుచు విహరించును. సోమ
సూర్యానలాత్మము. దహనాగ్ని యని పేరు
గల సంవర్త మేఘములతో నిండిన సూర్య కిర
ణములనుండి అమృత వర్షము కురియును.
దానివల్ల లోకములు ప్రపంచాలు సృష్టి స్థితి
లయములు పొందుచున్నవి. దేవయానమైన
సూర్యకిరణముల ద్వారా అమావాస్య నుండి



పౌర్ణమివరకు పితృయానమైన చంద్రకిరణ
ములద్వారా పౌర్ణమి నుండి అమావాస్య
వరకు లోకములు రాకపోకలు జరుపుచుండును
ఈ కాలమందు త్రిపురసుందరి ప్రతిపత్తునందు
త్రిపురసుందరి కళతోను, విదియనాడు పర
మేశ్వరికళతో తదియనాడు భగమాలిని, చవి
తిని నిత్యక్లిన్న, పంచమిని భేరుండ షష్ఠిని
వహ్నివాసిని, సప్తమిని మహావిశ్వేశ్వరి, అష్ట
మిని రౌద్రి, నవమిని త్వరిత, దశమిని కుల
సుందరి, ఏకాదశిని నీలపతాక, ద్వాదశిని సర్వ
మంగళ, త్రయోదశిని విజయ, చతుర్దశిని
జ్వాల, పంచదశిని మాలిని, షోడశిని త్రిపుర
సుందరి అను కళలతో విరాజిల్లును దీనిని శ్రీ
శంకరులు "సుధాసింధుర్మధ్యే" సౌందర్య
లహరి 8 శ్లో॥ లో వర్ణించియున్నారు చివరి

మెట్టున ఉత్తమ లోకమున శివాత్మక పంచ
మున హరి బ్రహ్మాదులు సేవింపుచుందురు
అందుదేవీ! నీకు తలగడ మహేశ్వరుడు దానిని
పట్టుకొన్నవాఁడు మహేంద్రుఁడు. ఇదిసంగ్ర
హముగా అది దైవికదృష్టి.

ఇంక ఆధ్యాత్మికదృష్టితో ఈ శ్రీ చక్ర
మును పరిశీలింతము. అమాత అనంతాపార
జ్యోతిర్మయ లోకములతో విహరించుచుగూడ
మహత్తులో మహత్తయి అణువులో అణువయి
కూడ అచింత్య నిర్వచనీయ రూపములతో
విహరించుచున్నది. ప్రాణికోటిని అందులో
ముఖ్యముగా మానవకోటిని అనుగ్రహించుటకు
మానవ శరీరమున స్థానము ఏర్పరుచుకొని
యున్నది. పృథివీతత్త్వాత్మకమైన గుదస్థాన



ము మొదలుకొని శిరస్సువరకుఁగల ఆధార
స్వాధిష్ఠాన మణిపూరకానాహత విశుద్ధాజ్ఞా చక్ర
ములగూడినది శ్రీ చక్రము. ఇది మూడుఖండ
ములుగా నున్నది. సోమ సూర్యా నలాత్మక
మైన మూలాధార స్వాధిష్ఠానచక్రములు రెండు
ఒకఖండము. దీనికి గుదము మొదలు లింగము
వరకు గలస్థానము. ఇట అగ్నికి స్థానము
గలదు. రుద్రగ్రంథి యుండును. ఏకె అగ్ని
జ్వాలలు గలవు. నాభిమొదలు హృదయము
వరకు స్థానముగల మణిపూర అనాహత చక్ర
ములు రెండు ఒక ఖండము. ఇది సూర్యుని
స్థానము. ఇది యుదకతత్త్వాత్మకమైనది శిఖాజ్వాల
లు గలవు. దానిని విష్ణుగ్రంథి యుండును.
దీనిపై విశుద్ధ్యాజ్ఞాచక్రములు రెండుగలవు.
కనుబొమ్మలు శిరస్సు వీనికి స్థానము. ఇది

చంద్రస్థానము. దానిని బ్రహ్మగ్రంధి యం
దురు. కుండలిని సర్పాకారము గలిగి మూలా
ధార చక్రమును ఆశ్రయించి బిసతంతువువలె
సన్ననై విద్యుత్తువలె మెఱయుచు నిద్రించి
యుండును. కుండలిని మేల్కొలుపుటకు చిన్న
వయస్సులో "గర్భాష్టమే బ్రాహ్మణముపన
యీత "బ్రాహ్మణునికి ఎనిమిదవయేట కుం
డలిని-శ్రీదేవి గాయత్రి అను పేర్లతో నున్న
శక్తిని మేల్కొల్పి పొందుటకు పరమర్షు లుపా
సనా మార్గముపదేశించి బాల్యమునుండి ప్రతి
దినము పొందుటకు సంధ్యోపాసనలో దానిని
ప్రార్థనలో చెప్పియున్నారు. "ఆయాతువరదా
దేవీ అక్షరంబ్రహ్మ సమ్మితం గాయత్రీం
ఛందసాం మాతేదం బ్రహ్మజుషస్వమే" అని
అని పలుపు గాయత్రిని మేల్కొలప ప్రార్థిం



చును. ఊరక శక్తిలేపితే లేచునదిగాదు ఆ
గాయత్రి దానికి సాధకుఁడు శక్తిసాధన చేయ
వలసియున్నది.

శ్లో॥ "పద్మాసనగ స్స్వస్థో గుదమాకుంచ్య
సాధకః
వాయుమూర్ధ్వగతం కుర్వన్ కుంభకా
విష్టమానసః
వాయ్వాఘాతవశాదగ్నిః స్వాధిష్ఠా
నగతో జ్వలన్
జ్వలనాఘాత పవనాఘాతై రున్నిద్రితో2
హిరాట్
రుద్రగ్రంథింతతో భిత్వా విష్ణుంగ్రంధిం
భినత్త్యః

బ్రహ్మగ్రంధింత భిత్త్వైవ కమలానిభినత్తిషట్
సహస్రకమలే శక్తి శ్శివేనసహమోదతే

"సైవావస్థా పరాజ్ఞేయా సైవ నిర్వృతి కారణం" సాధకుడు పద్మాసనమును స్థిరముగాఁ గూర్చుండి శ్రీచక్రమును ధ్యానించి గుదస్థానమును అకుంచించి వాయువును ఊర్ధ్వగమనము చేసి కుంభకమును మనస్సుంచి అనగా పూరక కుంభక రేచకములద్వారా ప్రాణాయామము చేసి కుంభకమును నిలిపి యుంచవలయును. పిదప వాయువు యొక్క యాఘాత వలన అగ్నిస్వాధిష్ఠానమును పొంది జ్వలించును. అపుడు సర్పరాజము అనగా కుండలిని అగ్నివాయువుల యాఘాతములచేత మేల్కొనును. పిదప అది రుద్రగ్రంధిని అనగా



మూలాధారస్వాధిష్ఠాన చక్రములను భేదించుకొని పిదప విష్ణుగ్రంధిని అనగా మణిపూరకానాహతముల భేదించును పిదప బ్రహ్మగ్రంధిని అనఁగా విశుద్ధాజ్ఞా చక్రములను భేదించుకొని శిరస్సునందున్న సహస్ర కమలమును ప్రవేశించి కుండలినీశక్తి శివునితో నైక్యమునొంది ఆనందించును. ఇదియే పరావస్థ. అదే బ్రహ్మానందకారణము. ఈమంత్ర శాస్త్రములో వామాచార పద్ధతులు కూడా ఉన్నవి. అవి వేదబాహ్యములు గాన ఉపేక్షింప దగినవి.

సంధ్యోపాసనలో గాయత్రీధ్యానములో గాయత్రీవర్ణనము ఇట్లుచేయఁబడినది.

ముక్తా విద్రుమహేమ నీలధవళచ్ఛాయై ర్ముఖై
స్త్రీక్షణైః
యుక్తామిందు నిబద్ధరత్న మకుటాంతత్త్వార్థ
వర్ణాత్మికాం
గాయత్రీం వరదాభయాంకుశ కశాః శుభ్రం
కపాలంగదాం
శంఖం చక్రమథారవింద యుగళం హస్తైర్వ
హంతీంభజే,

ఇందు గాయత్రి ముత్యమువలె పగడమువలె బంగారువలె శంఖమువలె నీలమైన ధవళమైన ఛాయలు ముఖములు గలిగి మూడు కన్నులతో విరాజిల్లుచున్నట్లు వర్ణించబడినది. సాధకుడు ప్రాణాయామము చేయుచున్న కొలది పైరూపములు మనోగోచరములగును. అది



యోగుల కనుభవము. దీనికి చంద్రుండె కిరీటమై యున్నాడు. ఈ వర్ణన యంతయు పైన చెప్పిన ఆధి భౌతికాధివర్ణనలతో వికసించు చున్నది. జగద్రక్షా దక్షయగు దీనికి అంకుశాదులు బాహ్యరూపములు. ఈవిధముగా సంధ్యోపాసన మొదలుకొని ఉపాసనా మార్గము ఎరిగియుండిన వటువు మొదలు వృద్ధుని వరకు పరమేశ్వరుని దర్శించి ఆనంద సామ్రాజ్యమును పొందుటకు ఋషులు మార్గమును చూపిరి.

"తేనకుండలినీ సుప్తా సంతప్తా సంప్రబుధ్యతే
దండాహత భుజంగీవ నిశ్వస్య ఋజుతాం వ్రజేత్
బిలం ప్రవిష్టేవతతో బ్రహ్మనాడ్యంతరం వ్రజేత్
(హఠయోగ ప్రదీపిక. 3_68)

పిదప మూలాధారములో నిద్రించిన కుండలిని ప్రాణాయామాదులచే సంతప్తయై మేల్కొని తల్లతో గొట్టబడిన త్రాచువలె ఋజువై బ్రహ్మనాడిలో ప్రవేశించును.

తత్సమంచద్వయో రైక్యం జీవాత్మ
పరమాత్మనోః
ప్రణష్ట సర్వ సంకల్పః సమాధిః సోఽభిధీయతే
(హఠయోగ ప్రదీపిక)

అపుడు సమముగ జీవాత్మపరమాత్మల ఐక్యము సిద్ధించును

సర్వసంకల్పములు పోవును. అదే సమాధి యనబడును. అదే పరమేశ్వరీ దర్శనము.

ఈ సమాధిలో కుండలిని మూడు గ్రంథులను భేదించుకొని సహస్రారముల మధ్యవర్తి



యగు చంద్రమండలమును కలుసుకొనును. సాధకుల తక్షణములోనే కుండలిని ప్రబోధ చెందవలెను. అపుడు అందుండి కారిన అమృత ధార ఆజ్ఞాచక్రమందున్న చంద్రమండలమును తడుపును. అందుండి కారిన యమృత ధారలు సర్వశరీరము తడుపును. అపుడు ఆజ్ఞా చక్రముపైనున్న చంద్రకళలు షోడశ చక్రమును ఆశ్రయించి తిరుగుచుండును. సహస్రారములో నున్న చంద్రమండలమే బిందుస్థానము. అక్కడి కళయే చిత్కళయై యానందరూపమై పరమాత్మ యనబడును. అది సర్వాంతర్యామిని, అదే త్రిపురసుందరి. అట్టి త్రిపురసుందరిని అధిభౌతికాధిదైవికాధ్యాత్మిక దశలలో ఉపాసింపవలెను. అట్టి త్రిపురసుందరిని ఉపాసించి ఉపాసకులు సచ్చిదానంద సామ్రాజ్యమున తేలుదురుగాక.

మన ఋషులు ఇట్టి మహోన్నత పతమును దర్శించి గాయత్రీ మంత్రోపదేశమును ఉపదేశించిరి. దానిని పైదృష్టితో ఉపాసించి సాధన చేయకపోవుటచే ఫలితము పొందలేకున్నాము. ఈ శరీరము అట్టి యుత్తమ లక్ష్యము పొందుటకు సరియగు సాధనము.

"యోగేనాంతే తనుత్యజాం" గాయత్రీ మంత్రయోగముచేత రఘువంశజులు శరీరము విడచు వారని మహాకవి కాళిదాసు వర్ణించెను. మనమిపుడు రోగముచేతనే శరీరమును వదలుచున్నాము. ఇట్టిసాధనచేయు యోగులజీవాత్మ సహస్రారము చేరి కపాల రంధ్రముద్వారా జ్యోతిర్మయ శరీరములు పొందును.

మనమిట్టి సాధనచేసి తరింతుముగాక.

(((o)))